క్లుప్తంగా

రూ.9.10లక్షలు పలికిన తైబజార్

కడ్తాల్: కడ్తాల్ గ్రామ పంచాయతీకి సంబంధించిన తైబజార్ వేలంపాటను ఎంపీఓ మధుసూదనాచారి ఆధ్వర్యంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి అధ్యక్షతన శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. 2023–24 సంవత్సరానికి సంబంధించి స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో తైబజార్‌కు ప్రభుత్వ కనీస ధర రూ.8,53,284 కాగా వేలంపాటలో మొత్తం ఆరుమంది పాల్గొన్నారు. గ్రామానికి చెందిన జల్కం రమేశ్ రూ.9.10 లక్షలకు వేలం పాడి తైబజార్‌ను దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, గ్రామ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు నర్సింహ, కార్యదర్శి జగన్, నాయకులు జహంగీర్‌అలీ, నరేందర్‌రెడ్డి, భిక్షపతి, చందోజీ, మహేశ్, మల్లేశ్‌గౌడ్, రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన



వేదిక పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: బీఆర్‌ఎస్ పార్టీ యువనేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి 63 రోజులపాటు చేపట్టిన పాదయాత్ర శనివారంతో ముగియనుంది. పాదయాత్ర ముగింపు సందర్భంగా పెద్దఅంబర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు కూడలిలో నియోజకవర్గస్థాయి బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు మంత్రి కేటీఆర్‌తో పాటు బీఆర్‌ఎస్ ప్రముఖులు హాజరు కానుండటంతో సభ ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే కిషన్ రెడ్డి పర్యవేక్షించారు. 20 వేలకు పైగా ప్రజలను సమీకరించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా పార్టీ శ్రేణులకు మంచిరెడ్డి పిలుపునిచ్చారు. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని ప్రశాంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

జీపీఎల్ విజేతలకు బహుమతుల ప్రదానం

తలకొండపల్లి: క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిలో ఉగాది పండుగను పురస్కరించుకొని జీపీఎల్ సీజన్–3 ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. గెలుపొందిన విజేతలకు శ్రీనివాస్ రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు.. హరికిషన్‌రెడ్డి, డేవిడ్, రేణురెడ్డి, జంగయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించండి

కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల ధర్నా

ఇబ్రహీంపట్నం రూరల్: పీఆర్‌సీ బకాయిలు, పెన్షనరీ బకాయిలు తక్షణమే చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన యూఎస్‌పీసీ రాష్ట్ర నాయకులు సీహెచ్ రవి, ఏర్పుల గాలయ్య మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న వేతనాలు, సప్లిమెంటరీ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రతినెల మొదటి తేదీన చెల్లించాల్సిన జీతాలు 15వ తేదీ దాటినా అందడం లేదని మండిపడ్డారు. అనంతరం జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపాల్‌నాయక్, వెంకటప్ప, చంద్రారెడ్డి, మద్దిలేటి, సుధాకర్,రాములయ్య, జగన్నాద్, రఘుపాల్, బుగ్గరాములు, భగవంత్‌రాజ్, నాగేంద్ర, కిషన్ చౌహాన్, సుగంధ, గణేష్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

టీపీసీసీ సభ్యుడు నిరంజన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీని కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఆదిబట్ల మున్సిపాలిటీలోని బొంగ్లూర్‌లోని క్లాం జంగారెడ్డి పంక్షన్ హాల్‌లో కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మర్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడుదామన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో ఆదివారం హాత్‌సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నమన్నారు. విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, నాయకులు జంగారెడ్డి,రజనీకాంత్‌గౌడ్, రాంరెడ్డి,ఉదయ్‌పాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్ద చెరువు చిన్నబోతోంది



కుంట్లూర్ చెరువులో డంప్ చేసిన రాళ్లు



ఎఫ్‌టీఎల్ పరిధిలో చదును చేసిన దృశ్యం

- ఎఫ్‌టీఎల్ పరిధిలో రాళ్లు, మట్టి డంపింగ్
- మత్స్య సంపదకు ముప్పు
- పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

హయత్‌నగర్: కాలువలు కబ్జా కాకుండా చూస్తాం... చెరువులను రక్షిస్తాం... ఆక్రమణదారులు ఎంతటి వారైనా వదిలిపెట్టం... అంటూ పాలకులు చేసిన ప్రకటనలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. చెరువుల శిఖం పరిధిలో రాళ్లు, మట్టితో పూడ్చివేసి చెరువుల ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు ఆక్రమణదారులు. కళ్లముందే చెరువులు కబ్జాలకు గురవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్టు మండలంలో తుర్కయాంజాల్ చెరువు కబ్జా ఉదంతం మరువక ముందే తాజాగా కుంట్లూర్ చెరువు కబ్జా బాగోతం బయటికి వచ్చింది.

ఎఫ్‌టీఎల్ పరిధిలో డంపింగ్..

మండలంలోని కుంట్లూర్ సర్వే నంబర్ 185లో పెద్ద చెరువు సుమారు 95 ఎకరాలలో విస్తరించి ఉంది. ఈ భూమిలో కొంతభాగం రైతుల ఆధీనంలో ఉంది. దానిని ఆసరాగా చేసుకుని అక్కడ కొంతమంది ఆక్రమణదారులు రాళ్లు, మట్టిని తీసుకొచ్చి డంపు చేస్తున్నారు. కొంత కాలంగా ఇలా డంపు చేస్తుండటంతో క్రమంగా చెరువు పూడుకుని పోతుంది. ఈ విధంగా ఎఫ్‌టీఎల్ పరిధిని పూడ్చివేస్తుండటంతో చెరువు ఉనికికే ప్రమాదం ఎర్పడే పరిస్థితి ఉంది. రాత్రి, పగలు అని తేడా లేకుండా పెద్దపెద్ద రాళ్లు డంపు చేసి మెషీన్ల సహాయంతో చదును చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అటు ఇరిగేషన్ అధికారులు కానీ, ఇటు రెవెన్యూ అధికారులు కానీ ఎవ్వరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెరువు పూర్తిగా కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కబ్జాదారులపై చర్యలు చేపట్టడంతో పాటు చెరువు రక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

“ చర్యలు తీసుకోవాలి



చెరువును క్రమంగా పూడ్చివేస్తుండటంతో చెరువులోని మత్స్య సంపదకు ముప్పు ఏర్పడే పరిస్థితి ఉంది. చెరువుపై ఆధారపడి ఉపాధి పొందతున్న వందలాదిమంది మత్స్య కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. ఆక్రమణలు తొలగించి చెరవును పూడ్చివేస్తున్నారిపై చర్యలు తీసుకోవాలి.

– శ్రీరాములు ముదిరాజ్, మత్స్య కార్మిక సంఘం సభ్యులు, కుంట్లూర్

కేసులు నమోదు చేస్తాం

పెద్ద చెరువును పూడ్చుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. చెరువలో రాళ్లు వేసిన ప్రాంతాన్ని పరిశీలించాం. నివేదికను అధికారులకు పంపించాం. చెరువును రాళ్లతో పూడ్చినవారే వాటిని తీసివేసేలా చర్యలు తీసుకుంటన్నాం. ఆక్రమణదారుపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశాం.

– గంగ, ఏఈ, ఇరిగేషన్

కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వండి

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వీరయ్య

కడ్తాల్: పారిశుధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు అందించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎగిరిశెట్టి వీరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఈ విషయమై ఎంపీడీఓ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు శేఖర్, బీజేపీ మండల అధ్యక్షుడు మాన్యనాయక్, ఎస్టీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మన్‌నాయక్, జిల్లా ఎస్టీ మోర్చా కార్యదర్శి సాయిలాల్, నాయకులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి..

తుర్కయంజాల్: పారిశుద్ధ్య కార్మికులకు నెల ప్రారంభం రోజునే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బది ్గెగ్ల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీకి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బోసుపల్లి ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి, రైతుసేవా సహకార సంఘం వైస్ చైర్మన్ రాంరెడ్డి, కౌన్సిలర్ శ్రీలత, నాయకులు పురుషోత్తం, మైలారం బాబు, దేవేందర్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

వనరులను సద్వినియోగం చేసుకోండి



ఆమనగల్లు: సర్పంచ్‌లను సత్కరించిన ఎంపీపీ పద్మారెడ్డి

వనరులను సద్వినియోగం చేసుకొని గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొనిపోవాలని నాయకులు తెలిపారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల పరిధిలోని మండల పిరషత్ కార్యాలయాల్లో పంచాయతీలకు దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ స్టేట్ వికాస్ పురస్కార్ అవార్డులను అందజేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఆమనగల్లు: సర్పంచ్ రజితను సత్కరిస్తున్న ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ అనురాధ



యాచారం: సర్పంచ్‌లు, కార్యదర్శులతో ఎంపీపీ సుకన్య



మంచాల: సర్పంచ్‌లు, కార్యదర్శులతో జెడ్పీటీసీ నిత్యారెడ్డి, డిప్యూటీ సీఈఓ రంగారావు



తలకొండపల్లి: అవార్డులతో సర్పంచ్‌లు, కార్యదర్శులు



కడ్తాల్: పురస్కారాలతో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు

ప్రజల దాహార్తి తీర్చండి

- చేసిన పనులకు బిల్లులు రావడంలేదు
- గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు
- సర్వసభ్య సమావేశంలో సభ్యుల మండిపాటు

యాచారం: వేసవికాలం ప్రారంభమైంది, మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచి ప్రజల దాహార్తి తీర్చాలని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. ఎంపీపీ కొప్పు సుకన్య అధ్యక్షతన శుక్రవారం యాచారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాల్ సర్పంచ్ పడకంటి కవిత, చింతపట్ల ఎంపీటీసీ సభ్యురాలు తాండ్ర లక్ష్మమ్మ తదితరులు మాట్లాడుతూ...గ్రామాల్లోని ప్రజలకు సరఫరా చేసే మిషన్ భగీరథ నీళ్లు సరిపోవడం లేదని అన్నారు. మోటార్ల మరమ్మతులు పంచాయతీలకు పెద్ద భారంగా మారిందని అన్నారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరా పెంచాలని విజ్ఞప్తి చేశారు. క్రీడా ప్రాంగణాల మరమ్మతులు చేపట్టి ఏడాది గడుస్తున్న నేటికీ బిల్లులు రాలేదని గడ్డమల్లయ్యగూడ, యాచారం సర్పంచ్‌లు అచ్చెన జంగయ్య, ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తిచేసిన వెంటనే బిల్లులు మంజూరయ్యేలా కృషిచేయాలని తక్కళ్లపల్లి సర్పంచ్ సంతోష అన్నారు.

ఉపాధి కూలీలకు డబ్బులేవి..

గ్రామాల్లో ఉపాధి పనులకు కూలీల హాజరు శాతం పెంచేలా కృషి చేయాలని అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలకు సూచిస్తున్నారు... సంతోషమే కాని, కూలీలను పనులకు పంపిస్తే వారికి రెండు, మూడు వారాలు దాటినా బిల్లులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని కొత్తపల్లి, మాల్ సర్పంచ్‌లు హబీబుద్దీన్, కవిత తదితరులు ఈజీఎస్ ఏపీఓ లింగయ్యను ప్రశ్నించారు. ఎంపీపీ కొప్పు సుకన్య జోక్యం చేసుకుని మండలంలో ఎంతమంది కూలీలకు ఎన్ని డబ్బులు బకాయి ఉందో తనకు తెలియజేయండి తానే స్వయంగా జిల్లా కలెక్టర్, డీఆర్‌డీఏ పీడీలతో మాట్లాడుతానని అన్నారు.

విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు నడుస్తున్నాయని, ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నట్లు సర్పంచులు హబీబుద్దీన్,కిష్ట మండిపడ్డారు.ఎక్సైజ్ ఎస్‌ఐ యాదయ్య మాట్లాడుతూ.. బెల్టు దుకాణాల నడిపే వారిపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు 9440902313, 8309746356 నంబర్లకు ఫోను చేసి సమాచారంఇస్తే మీ పేర్లు గోప్యంగా ఉంచడంతో పాటు బెల్టు దుకాణాలను మూసివేయిస్తామన్నారు.

వడగళ్ల బాధితులకు ఆదుకోవాలని తీర్మానం..

ఇటీవల కురిసిన వడగళ్ల వర్షం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని మంతన్‌గౌరెల్లి ఎంపీటీసీ సభ్యురాలు కొర్ర జ్యోతినాయక్ సభలో ప్రస్తావించారు. ఇళ్లు ధ్వంసమైన వారికి రూ.లక్ష నగదు, పంటలు నష్టపోయిన వారికి ఎకరాకు రూ.50వేల చొప్పున పరిహారం ఇచ్చేలా సభలో తీర్మానం చేయాలని జ్యోతి సూచించగా ఎంపీపీసుకన్య సానుకూలంగా స్పందించి సభలో రైతాంగాన్ని ఆదుకోవడంపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, వైస్ ఎంపీపీ శ్రీనువాస్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఎంపీడీఓ విజయలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఉదయశ్రీ, సంతోష, లక్ష్మీపత్తిగౌడ్, బావయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుకన్య

పంచాయతీ సిబ్బందికి దళితబంధు ఇవ్వండి

ఎంపీడీఓకు బీజేపీ నేతల వినతి

యాచారం: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపడుతున్న పంచాయతీ సిబ్బందికి ప్రాధాన్యత కింద మొదట దళితబంధు పథకం వర్తింపజేయాలని బీజేపీ శ్రేణులు శుక్రవారం ఎంపీడీఓ విజయలక్ష్మీకి వినతిపత్రం అందజేశారు. మండల దళిత మోర్చా అధ్యక్షుడు దయాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ దళితమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా మాట్లాడుతూ.. పంచాయతీల్లో అత్యధికంగా ఎస్సీలే పనిచేస్తున్నారని అలాంటి వారికి మొదట దళితబంధు పథకం వర్తింపుజేయాలన్నారు. యాచారం సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు రమేష్, జంగయ్యగౌడ్, రమేష్, నర్సింహ, రాజు, పాండు, కృష్ణ, వెంకటేష్, మధు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

తలకొండపల్లి: మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ అభియాన్‌లో భాగంగా చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన రోజువారీ పోషకాలన్నీ లభిస్తాయన్నారు. ఎదిగే పిల్లలకు చిరుధాన్యాలు ఇవ్వడంతో వారిలో పోషకాహార లోపం తొలగిపోయి శారీరక ఎదుగుదల వేగంగా ఉండే అవకాశాలుంటాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్ తిరుమల, టీచర్ పద్మ, వెంకటయ్య, పవన్, నవనీత, లత, కల్పన పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

ఇబ్రహీంపట్నం రూరల్: చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఇబ్రహీంపట్నం ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిశ్రీ తెలిపారు. పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆదిబట్ల మున్సిపాలిటీలోని మంగళ్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ ఆధ్వర్యంలో పోషణపై అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ సరళ, అంగన్‌వాడీ టీచర్ మల్లమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .



మంచాల: ప్రదర్శనను తిలకిస్తున్న నాయకులు, అధికారులు

చిరుధాన్యాలతో అధిక పోషకాలు..

మంచాల: చిరు ధాన్యాల్లో అధిక పోషకాలు ఉంటాయని మంచాల జెడ్పీటీసీ మర్రి నిత్యారెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ రంగారావు అన్నారు. శుక్రవారం మంచాల మండల కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ తేజ్ సింగ్, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు పల్లవి, కల్పన, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యాత్ర సంతృప్తినిచ్చింది



బోనాలతో ప్రశాంత్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

- నేటితో ముగియనున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ప్రగతి నివేదన పాదయాత్ర
- 63రోజుల పాటు 780 కి.మీ సాగిన యాత్ర
- సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక

అబ్దుల్లాపూర్‌మెట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను.... ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ పార్టీ యువనేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి (బంటి) చేపట్టిన ప్రగతి నివేదన పాదయాత్ర శనివారంతో ముగియనుంది. 63రోజుల పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, నాలుగు పురపాలక సంఘాల్లోని 95 గ్రామాల మీదుగా 780 కిలోమీటర్ల మేర జనవరి 22వ తేదీన యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో ప్రారంభమైన పాదయాత్ర శనివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ముగియనుంది. యాత్రలో ప్రజల నుంచి తానుతెలుసుకున్న విషయాలు, సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టనున్న చర్యలపై యాత్ర ముగింపు సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డితో సాక్షి మాట్లాడింది. ఆ చిట్‌చాట్ మీ కోసం..

సాక్షి: ప్రగతి నివేదన యాత్ర చేపట్టడానికి గల కారణాలేమిటి?

ప్రశాంత్‌రెడ్డి: ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి దూరంగా ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్వరాష్ట్రంలో కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే మంచిరెడికిషన్‌రెడ్డి సారథ్యంలో కేవలం 8 ఏళ్ల కాలంలోనే ఎంతో అభివృద్ధి చెందింది. రూ. 2500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వ పథకాలను, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లి... ఇంకా ఎలాంటి సదుపాయాలను కోరుకుంటున్నారో తెలుసుకునేందుకే యాత్ర చేపట్టా.

సాక్షి: ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఏ మేరకు లబ్ధి చేకూర్చాయి?

ప్రశాంత్‌రెడ్డి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయి. అర్హులందరూ లబ్ధి పొందుతున్నారు. మళ్లీ కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారు.

సాక్షి: ప్రగతి నివేదన యాత్ర ద్వారా ప్రధానంగా గుర్తించిన సమస్యలు ఏమిటి..?

ప్రశాంత్‌రెడ్డి: యాచారం మండలం కొత్తపల్లిలో ఇబ్బందికరంగా ఉన్న ఎముకల పరిశ్రమను గుర్తించి మూసివేయించాం. మంచాల మండలంలో ఉపాధి కల్పన కోసం స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా చూడాలని ప్రజలు కోరారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో మురుగునీరు సమస్య పరిష్కారానికి మూసీ వరకు పైపు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. బండరావిరాల మైనింగ్‌జోన్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాం. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో పేదలకు సొంతిళ్లు కావాలని నా దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం తీసుకువచ్చిన గృహలక్ష్మి పథకం ద్వారా పేదల సొంతింటి కళ నెరవేరుస్తాం.

సాక్షి: యాత్రలో ప్రజలు ఎలా ఆదరించారు?

ప్రశాంత్‌రెడ్డి: ప్రతి ఒక్కరూ తమ సొంత బిడ్డలా ఆదరించారు. యాత్ర కొనసాగుతున్న ప్రతి గ్రామంలో రాజకీయాలకు అతీతంగా పట్టం కట్టారు. ముఖ్యంగా మహిళలు ఎంతో ఆప్యాయంగా మంగళహారతులతో స్వాగతం పలికారు.

సాక్షి: యాత్రలో మీ దృష్టికి వచ్చిన సమస్యలను ఎలా పరిష్కరిస్తారు?

ప్రశాంత్‌రెడ్డి: గ్రామాల్లో గుర్తించిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లా. ఆయా పనులకు నిధులు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రాధాన్యతా క్రమంలో ప్రొసీడింగ్స్ ఇప్పించి నెల రోజుల్లోగా ఆయా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా.

సాక్షి: యాత్రకు పార్టీ శ్రేణుల నుంచి ఎలాంటి సహకారం లభించింది?

ప్రశాంత్‌రెడ్డి: నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ కమిటీల నాయకులందరూ కలిసికట్టుగా ముందుండి యాత్ర విజయవంతం కావడానికి సహకరించారు. వారందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నా.

నేటి ముగింపు సభకు రానున్న కేటీఆర్

ప్రగతి నివేదన యాత్ర ముగింపును పురస్కరించుకుని పెద్దఅంబర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు కూడలి సమీపంలో శనివారం నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు హాజరుకానున్నారని ప్రశాంత్‌కుమార్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమయ్యే సభకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెందిన పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక



ఆమనగల్లు: ఇఫ్తార్ విందులో శ్రీనివాస్‌గౌడ్


ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులు ఖాదర్ నివాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. రంజాన్ మాసం ప్రారంభం తొలిరోజున ఆయా మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఖాదర్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో నిర్వాహకులు ఖాదర్, జబ్బార్, కరీం,రహీం, పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు రాము, మసీదు కమిటీల అధ్యక్షులు మాసూం, గౌస్, ఖాదర్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండలంలో..

కడ్తాల్: రంజాన్ ఉపవాస దీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని మజీద్ ఖుబా, మజీద్ అర్షద్‌లో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు, మజీద్ ఇమాం మౌలానా జహీరుద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి మజీద్ వద్దకు వెళ్లి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు రవూఫ్, ఉపాధ్యక్షుడు జావీద్, నాయకులు నర్సింహ, వెంకటేశ్ పాల్గొన్నారు.

మతోన్మాద చర్యలను తిప్పికొడదాం

సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎం నేతలు

ఇబ్రహీంపట్నం: ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ మతోన్మాద చర్యలను తిప్పికొట్టి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. ఇబ్రహీంపట్నంలోని పాషానరహరి స్మారక కేంద్రంలో జన చైతన్య యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. మార్చి 17న వరంగల్‌లో ప్రారంభమైన జనచైతన్యయాత్ర ఈనెల 28న జిల్లాలోని మంచాల, ఆరుట్ల, యాచారం, మాల్ నుంచి సాగర్ హైవే మీదుగా ఇబ్రహీంపట్నం వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు యాదయ్య, సామేల్, మధుసూదన్ రెడ్డి, జగదీశ్, జంగయ్య, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్, జగన్, జంగయ్య, నర్సింహ, కిషన్, మల్లేష్ పాల్గొన్నారు.